

RAMACHANDRA REDDY P
Digitally signed by RAMACHANDRA REDDY P
DN: c=IN, st=Andhra Pradesh,
2.5.4.20=ca415ea7fba2f1559a7e3282b8b91084f240387089847ddb781a9589069116b5,
postalCode=524001, street=VIKRAMA SIMHAPURI UNIVERSITY KAKUTUR,
pseudonym=12952d3b031ac01c2aaac0c7ca010392,
serialNumber=60f9e00f7b99a7a06e1de98fbd2904a2bc78063837c12181fd6d030b6097cb6a,
ou=VIKRAMA SIMHAPURI UNIVERSITY,
o=VIKRAMA SIMHAPURI UNIVERSITY,
cn=RAMACHANDRA REDDY P
Date: 2023.03.18 16:24:55 +05'30'

## Workshop on "Swachhta Action Plan"

VSU NSS Cell in association with MGNCRE organized One day online workshop on **"Swachhta Action Plan"** on 3rd June 2020 for NSS programme officers of NSS units working under the jurisdiction of Vikrama Simhapuri University. Main objective of the programme is Capacity Building of Mentor Institutions under Swachhta Action Plan. One day online workshop mainly focused on Sanitation, Greenery Development, Liquid and Solid Waste Management and Energy Conservation. Prof. B. Ravindranath Reddy, Scientist, Aacharya NG Ranga Agricultural University, given elaborative presentation on various methods of water Conservation. Sri.Shafi, Resource person, DPO office, Nellore has discussed in detail about various Solid Waste Management strategies.

(Platform :-GoTo Meeting; Link :- https://global.gotomeeting.com/join/111280069; Access Code:- 111-280-069)



## News paper Clippings

ంబంలో ఒక్కరికే 'నేతన్న నేస్తం'

రి తెల్లకార్డు ఉంటేనే!

## సామాన్యులకు స్వచ్ఛతపై అవగాహన

● వీఎస్‌యూ రెక్టార్ చంద్రయ్య

**వెంకటాచలం, జూన్ 3 :** సామాన్యుల్లో స్వచ్ఛతపై అవగాహన వచ్చిందని, కొంతమేరకు వారి ఆలోచన ధోరణిలో కూడా మార్పు వచ్చిందని వీఎస్‌యూ రెక్టార్ ఎం చంద్రయ్య పేర్కొన్నారు. వీఎస్‌యూ జాతీయ సేవా పథకం, మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌లో శుభ్రత కార్యాచరణ ప్రణాళికపై ఒక్క రోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశంలో స్వచ్ఛతపై అవగాహన కల్పించామన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్ విజయకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి కళాశాల దత్తత గ్రామాల్లో స్వచ్ఛత యాక్షన్ ప్లాన్‌ను తప్పకుండా పాటించాల న్నారు. మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ ప్రసన్నకుమార్, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ రిసోర్సు పర్సన్ సాయికిరణ్, వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయ్‌శంకర్, వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త బీ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ వివేకానంద, వెటర్నినరీ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ సర్జన్‌రెడ్డి, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ తులసి, డీఎఫ్‌వో రవిశంకర్, వీఎస్‌యూ ప్రిన్సిపాల్ ఎస్ సుజానాయర్, పునరుత్పాదక వనరుల జిల్లా అధికారి రామలింగయ్య పాల్గొన్నారు.

### ఆటోను ఢీకొన్న లారీ

**బుచ్చిరెడ్డిపాళెం, జూన్ 3:** బుచ్చిరెడ్డిపాళెం కనిగిరి రిజర్వాయర్ వద్ద ముంబయి హైవేపై ఎదురుగా వస్తున్న ఆటోను లారీ ఢీకొనడంతో ఆటో నుజ్జునుజ్జైంది. డ్రైవరుకు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జిలానీ తెలిపారు.

**మద్యం సీసాల పట్టివేత :** బుధవారం బుచ్చిలోని చెన్నూరురోడ్డులో 12 మద్యం సీసాలను, తరలిస్తున్న వ్యక్తి బైక్‌ను సీజ్‌చేసినట్లు ఎక్సైజ్ సీఐ ప్రసన్నలక్ష్మీ తెలిపారు.

### వ్యక్తిగత దూషణలపై కేసు నమోదు

**పొదలకూరు రూరల్, జూన్ 3 :** స్థానిక ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఉద్దేశించి వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో వైరల్ చేసిన దేగపూడికి చెందిన నోటి శ్రీనివాసులు రెడ్డి, రాధాకృష్ణపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వీరిపై కండలేరు స్టేషన్‌లో అక్రమ గ్రావెల్ కేసు నమోదైంది.

ఆంధ్రజ్యోతి Thu, 04 June 2020
https://epaper.andhrajyothy.com/c/52497811

## స్వచ్ఛతపై ప్రతివారికి అవగాహన కల్పించాలి

**విశాలాంధ్ర-వెంకటాచలం :** విఎస్‌యూ ఎన్ఎస్ఎస్ఆధ్వర్యంలో హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంస్టిట్యూషన్ లో శుభ్రత కార్యాచరణ ప్రణాళిక (స్వచ్ఛత యాక్షన్ ప్లాన్) మీద ఒక్క రోజు వర్క్ షాప్ మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సెల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ (ఎంజిఎన్‌సీఆర్ఇ)అండ్ జాతీయ సేవా పథకం అద్వర్యం లో శుభ్రత కార్యాచరణ ప్రణాళిక (స్వచ్ఛత యాక్షన్ ప్లాన్) మీద ఒక్క రోజు వర్క్ షాప్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎం . చంద్రయ్య పాల్గొని ఆన్ లైన్ వర్క్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధానిమంత్రి మోడీ పిలుపుమేరకు దేశంలో స్వచ్ఛత మీద వివిరిగా అవగాహన కల్పించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఎంజిఎన్‌సీఆర్ఇ చైర్మన్ డా. ప్రసన్న కుమారు ఈ వర్క్ షాప్ లో పారిశుధ్యం, హైజీన్ , పచ్చదనం, వ్యర్థపదార్థాల నిర్వహణ, నీటీ పొదుపు, పునరుత్పాదక వనరుల మీద ఆయా రంగాలలో నిష్ణాతులైన వారిచే ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమప్రారంభ కార్యక్రమములో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డా. కె. రమేష్ రెడ్డి పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్సు పర్సన్ సాయికిరణ్, ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డా. ఉదయ్ శంకర్ అల్లం సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కళాశాల శాత్రవేత్త ఆచార్య బి. రవీంద్రనాథ్ రెడ్డి, ఎన్టీఆర్ హెల్త్ విశ్వవిద్యాలయ ఆచార్యులు డా. వివేకానంద, వెటర్నినరీ విశ్వవిద్యాలయ ఆచార్యులు డా. సర్జన్ రెడ్డి, కేవీకే శాస్త్రవేత్త డా. తులసి, నెల్లూరుఎన్ఎస్ఎస్ రవిశంకర్, ఆచార్య ఎస్. సుజా నాయర్, పునరుత్పాదక వనరుల జిల్లా అధికారి రామలింగయ్య, డా. ఆర్ మధుమతి , డా. కె. సునీత, షఫీ, అంజలి మరియు రమేష్ రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు.

## స్వచ్ఛతపై అవగాహన అవసరం

● వీఎస్‌యూ రెక్టార్ చంద్రయ్య

**వెంకటాచలం:** స్వచ్ఛతపై సామాన్య ప్రజానీకానికి అవగాహన కల్పించాలని విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ) రెక్టార్ ఎం.చంద్రయ్య తెలిపారు. వర్సిటీ జాతీయ సేవా పథకం, మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్‌లో శుభ్రత కార్యాచరణ ప్రణాళికపై ఒకరోజు వర్క్‌షాప్‌ను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించారు. రెక్టార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వీఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి కళాశాల దత్త గ్రామాల్లో స్వచ్ఛత యాక్షన్ ప్లాన్‌ను తప్పకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ ప్రసన్నకుమార్, రిసోర్స్‌పర్సన్ సాయికిరణ్, వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త అల్లం ఉదయ్ శంకర్, నెల్లూరు డీఎఫ్ఓ రవిశంకర్, వీఎస్‌యూ ప్రిన్సిపల్ సుజానాయర్, పునరుత్పాదక వనరుల జిల్లా అధికారి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 04 June 2020
https://epaper.sakshi.com/c/52497465

Paper clippings of SWACHATHA Programme

**Committee from Ministry of "Jalsakti Mission" visited VSU campus to overview the Water conservation practices being implemented at Vikrama Simhapuri University, Nellore On 06-01-2021**





